PROGRAMME

On

Financial Literacy

Chief Resource Persons

Sri R. Subrahmanyam
Regional Director(AP & TS) Reserve bank of India

&

Sri S. Subbaiah
General Manager, FIDA, Reserve bank of India

On: 04-08-2017

Organized by

HRD CENTRE
(Skill Development & Placement Cell)

SRI Y N COLLEGE NARSAPUR

A programme on “Financial Literacy by Sri R. Subrahmanyam, Regional Direcor, AP & Telangana, for Degree final Year students.

On: 04-08-2017

NEWS PAPER CLIPPINGS

ఈనాడు పశ్చిమగోదావరి | శనివారం 5 ఆగస్టు 2017

బ్యాంకింగ్ విధానాలపై అవగాహన పెంచుకోవాలి

వైఎన్ కళాశాల వీధి (నరసాపురం పట్టణం), న్యూస్‌టుడే: రిజర్వు బ్యాంకు కొత్తగా ప్రవేశపెట్టిన విధానాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల రిజర్వుబ్యాంకు ప్రాంతీయ డైరెక్టర్ ఆర్.సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక శ్రీవైఎన్ కళాశాలలో శుక్రవారం 'ఆర్థిక అక్షరాస్యత' అనే అంశంపై కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు అధ్యక్షతన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుబ్రమణ్యన్ మాట్లాడుతూ విద్యార్థులు ఏ విధంగా ఆర్థిక ప్రణాళికలు రూపొందించుకోవాలో బ్యాంకింగ్ వ్యవస్థను అవగాహన చేసుకోవడం ద్వారా తెలుస్తుందన్నారు. రిజర్వు బ్యాంకు విధానాలు, కొత్తగా ప్రవేశపెట్టిన పద్ధతులు, క్రెడిట్‌కార్డ్, డెబిట్ కార్డ్, ఆన్‌లైన్ బ్యాంకింగ్ తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. రాబోయే కాలంలో నగదు రహిత లావాదేవీలదే కీలకపాత్ర అని అన్నారు. రిజర్వు బ్యాంకు ఎఫ్‌డీఐ విభాగం జీఎం డాక్టర్ ఎస్. సుబ్బయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా బ్యాంకింగ్ సేవలు విస్తరిస్తున్నాయన్నారు. బ్యాంకింగ్ రంగంపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో బీఈడీ కరస్పాండెంట్ పోలిశెట్టి రఘురామ్, డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ చినమిల్లి శ్రీనివాస్, దిరిశాల వెంకటేశ్వరరావు, డి. పార్థసారథి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రిజర్వు బ్యాంకు ప్రాంతీయ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం

సాక్షి
5 పశ్చిమగోదావరి | శనివారం | ఆగస్టు | 5 | 2017

క్యాష్‌లెస్ వైపు మళ్లాలి

రిజర్వు బ్యాంక్ రీజినల్ డైరెక్టర్ సుబ్రమణ్యన్

నరసాపురం : భవిష్యత్‌లో ప్రతి ఒక్కరూ క్యాష్‌లెస్ లావాదేవీలవైపు కచ్చితంగా మారాలని రిజర్వుబ్యాంక్ రీజినల్ డైరెక్టర్ (ఏపీ, తెలంగాణ) ఆర్.సుబ్రమణ్యన్ పేర్కొన్నారు. శుక్రవారం వైఎన్ కళాశాల హెచ్‌ఆర్‌డీ సెంటర్, రిజర్వు బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో ×ఆర్థిక అక్షరాస్యత‌ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డిజిటల్ ఇండియా నినాదంతో భారత ప్రభుత్వం ముందుకెళుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పూర్తిగా ఆన్‌లైన్ లావాదేవీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆదే జరిగితే త్వరలో లక్ష్యం నెరవేరుతుందని చెప్పారు. క్యాష్‌లెస్ లావాదేవీలతో ఎంతో ప్రయోజనం ఉందని వివరించారు. రిజర్వు బ్యాంకు మరో అధికారి డాక్టర్ కె.సుబ్బయ్య మాట్లాడుతూ రిజర్వుబ్యాంకు కొత్తగా అమల్లోకి తెచ్చిన పథకాలను వివరించారు. విద్యార్థులు ఆర్థిక ప్రణాళిక ఎలా చేసుకోవాలి, పాదుపు పద్ధతులను వివరించారు. కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. బీఈడీ కళాశాల కరస్పాండెంట్ పోలిశెట్టి రఘురామ్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర్లు, హెచ్‌ఆర్‌డీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్, డాక్టర్ డి.వెంకటేశ్వరరావు, గంధం రామకృష్ణ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ ఆర్.సుబ్రమణ్యన్